కథ

# ప్రమోదం

-వీటూరి భాస్కరమ్మ

ఉదయం పది గంటలయ్యింది.

వంట ముగించి గ్యాస్‌స్టవ్ కట్టేసి నుదుటికి పట్టిన చెమటను చీరకొంగుతో తుడుచుకుంటూ హాల్లోకి వచ్చింది సుందరమ్మ.

అప్పటికి రేఖ ఇంకా ఫైల్స్ రాయటంలో మునిగిపోయే ఉంది.

దీర్ఘంగా నిట్టూర్చింది సుందరమ్మ కూతుర్ని చూస్తూ.

ఏమిటో మాయదారికాలం! చక్కగా పెళ్లి చేసుకుని పిల్లల్ని కని, హాయిగా సంసారం చేసుకునే వయసులో ఉద్యోగం వెలగబెడుతూ, పెళ్ళిమాట ఎత్తితే చిరునవ్వుతో దాటవేస్తూ, బంగారంలాంటి వయసుని అడవిపాల్జేస్తూ...ఎన్నాళ్ళిలా! ఏం సాధించాలని..?

రేఖ తలెత్తి తల్లికేసి చూసింది.

ఏమిటమ్మా! అలా నిల్చున్నావ్! వంట అయిందా? అడిగింది.

అయింది తల్లీ! నీదే ఆలస్యం

రేఖ పెన్ కాప్ పెట్టి వేళ్ళు విరుచుకుంటూ కుర్చీలో వెనక్కు వాలి కళ్ళు మూసుకుంది.

అబ్బ విసుగ్గా ఉంది లైఫ్. మార్పంటూ లేకుండా ఎన్నాళ్ళిలా? నిన్న అదే ప్రశ్న అమ్మ వేస్తే కొట్టిపారేసింది తను. ఇప్పుడు తన మనసూ అదే ప్రశ్నిస్తోంది. దానికి ఏం జవాబు చెబుతుంది. అమ్మా నాన్నలకు తన పెళ్ళి ఒక సమస్య కారాదని ఉద్యోగం చేస్తున్ననీ, నాలుగైదేళ్ళు కష్టపడి జీతం మిగిల్చి తన కట్నం సొమ్ము తానే సమకూర్చుకోవాలన్నదే తన ధ్యేయం అని చెప్పటానికి సంకోచం ఎందుకు?

రేఖా! అన్నం పెట్టాను రా వంటింట్లోంచి తల్లి పిలుపుకు ఈ లోకంలోకి వచ్చింది రేఖ.

బాత్‌రూమ్‌లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని వంటింట్లోకి నడిచింది. భోజనం ముగించి, తయారై వానిటీ బ్యాగ్ తీసుకుంటూ వాచీకేసి చూసుకుంది.

పదిన్నర!

బాబోయ్! తొందరగా వెళ్ళాలి. లేకపోతే యముడి చేత అక్షింతలు తప్పవు అనుకుంటూ తల్లికి చెప్పి రోడ్డు మీదకొచ్చింది.

రేఖ ఆఫీసుకు చేరుకునే సరికి పావు తక్కువ పదకొండయ్యింది. లోపలకు ఎంటరై చుట్టూ చూసింది స్టాఫ్ అక్కడక్కడ ఇద్దరు ముగ్గురుగా చేరి కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇంకొందరు విలాసంగా సిగరెట్లు కాలుస్తున్నారు. అంటే యముడు ఇంకా రాలేదన్న మాట!

రిజిష్టర్‌లో సంతకం చేసి రిలీఫ్‌గా ఊపిరి పీల్చి తన సీట్‌కేసి నడిచింది. కూర్చుంటూ అలవాటుగా పక్క సీట్‌కేసి చూసింది. అది ఖాళీగా ఉంది. అంటే భ్రమర ఇంకా రాలేదన్నమాట.

ఎప్పుడూ టైమ్‌కొచ్చే తనకి ఈరోజు ఏమైందబ్బా

గేటు ముందు కారు చప్పుడైంది.

అందరూ అలర్టయ్యారు.

అయిదు నిమిషాల తర్వాత ఆఫీసర్ ధనంజయ రావు లోపలకొచ్చాడు.

స్టాఫ్ లేచి నిల్చుని విష్ చేసారు.

అందరి వందనాలూ అందుకుంటూనే నాలుగువేపులా పరిశీలనగా చూసి తలూపి తన రూమ్‌లోకి నడిచాడు.

పది నిమిషాల తర్వాత ప్యూన్ కోటయ్య రేఖ టేబుల్ వద్దకు వెళ్ళి నిల్చున్నాడు.

ఏమిటి కోటయ్యా? ఊపిరి బిగబట్టి అడిగింది.

భ్రమరమ్మగారు ఇంకా రాలేదాండీ

లేదు. నేనూ అదే చూస్తున్నాను

కోటయ్య వెళ్ళిపోయాడు. నిశ్చింతగా ఊపిరి పీల్చుకుంది రేఖ. మరోపావుగంట దాటాక అప్పుడొచ్చింది భ్రమర.

ఏమిటీ ఈరోజు ఇంతాలస్యం? ఇప్పుడే నీ గురించి అనుకుంటున్నా. నీకు నూరేళ్ళాయుష్షు.

చాల్లే. ఇరవై ఏళ్ళకే బోర్ కొడుతూంటే ఇంకా ఎనభై ఏళ్ళు గడపాలా?

నీకా? లైఫ్ బోరా? సర్లే దానికేం గాని ఈరోజెందుకింత ఆలస్యమైంది?

ఆలస్యమెక్కడ? ఇంకా పదకొండేగా అయ్యింది

ఆ లేట్ చాలదేంటి? ఇప్పటికే మన యముడు కబురెట్టాడు గుసగుసగా అంది రేఖ.

ఇంటర్వ్యూ నుంచి వస్తున్నాను. అడిగితే అదే చెప్తానాయనకు

ఇంటర్వ్యూనా?! ఆశ్చర్యంగా చూసింది రేఖ.

భ్రమర నవ్వింది. నీదొట్టి మట్టి బుర్ర. ఈ ఉద్యోగాన్ని వెలగబెడుతూ వేరే జాబెందుకు చేస్తాను? ఇంటర్వ్యూ అంటే మనలాంటి అమ్మాయిలకు మాత్రమే ఎదురయ్యేది కొంటెగా నవ్వింది.

ఓహో. అయితే పెళ్ళి చూపులన్నమాట. అమ్మ దొంగా! ఇంతకు ముందు చెప్పలేదేం?

చెప్పటానికసలు ముందుగా నాకు తెలిసి చస్తే గదా. అన్నయ్య అప్పటికప్పుడు వాళ్ళతో దిగాడు.

అవునూ. ఇంతకూ మీ కాబోయే శ్రీవారేం చేస్తారు? ఇంజినీరా? డాక్టరా?

ఏదీ కాదు. ఉత్త స్కూల్ టీచర్ నిట్టూర్చింది భ్రమర.

పోనీ ఎవరో ఒకరు. అసలీ రోజుల్లో ఇంగ్లీషు ముక్కలు రెండొస్తే చాలు. ఎనభై వేలు అడుగుతున్నారు. ఇక ఇంజనీర్లూ, డాక్టర్లూ అయితే లక్షల్లోనే. మనమెక్కడ తూగగలం. ఇంతకూ అతడికి కట్నం ఎంతకావాలిట?

వాళ్ళకు కట్నం అక్కర లేదట చెప్పింది భ్రమర.

అయితే ఇంకేం ఒప్పేసెయ్.

నాకూ అలాగే అనిపిస్తోంది. సురేష్ చాలా బావున్నాడు అరమోడ్పు కళ్ళతో అంది.

సురేష్! అతడెవరు?

అబ్బ! నీతో ఇదే చిక్కు. ఏదీ బుర్రకెక్కదు గదా. సురేష్ అంటే స్కూల్ టీచర్. అంటే పెళ్ళికొడుకు..

ఓహో అంది రేఖ కొంటెగా.

మళ్ళీ ఏదో చెప్పబోతూ ఆఫీసర్ గదిలోంచి కోటయ్య రావటం గమనించింది.

అదిగో మళ్ళీ నీకే పిలుపొస్తోంది అంది మెల్లిగా భ్రమర నవ్వుకుంటూ లేచింది.

★★★

మర్నాడు ఆఫీసులో అడుగుపెడుతూనే తన కుడి పక్క సీటుకేసి చూసి ఉలిక్కిపడింది రేఖ. కుర్చీలో కూర్చుని తలొంచుకుని ఫైల్స్ చూస్తున్నాడో అందమైన యువకుడు.

ఆ సీట్లో పని చేసే చాడీల చలపతి వెళ్ళిపో క ఎవరొస్తారా అని ఉత్కంఠతో ఎదురు చూసింది . ఇంత బావున్న సినీహీరో వస్తాడని అనుకుందా! భ ఈరోజేమిటీ తను ఇలా ఆలోచిస్తోంది? ఇంత టే అందమైన మగవాళ్ళెంతమంది తనకు తారసపడలే . ఇంకెంతమంది తనతో ఐలవ్‌యూ రేఖా! అనలే ? అప్పుడేమైంది ఈ సంచలనం!

హలో మేడమ్! అతడు రేఖ టేబుల్ కు వచ్చి పలకరించాడు పరిచయం చేసుకునేంద న్న ట్లుగా.

హలో అంది రేఖ వణుకుతున్న కంఠంతో.

నా పేరు వికాస్. ఈరోజే వచ్చాను. అందర్నీ చయం చేసుకోవడమైంది. మీరూ..మీ ప్రక్క సీట్లే.

తన పేరు భ్రమర. ఇంకా రాలేదు. నా పేరు రేఖ. రెండేళ్ళ య్యింది ఇక్కడ చేరి

సర్లెండి వచ్చాక పరిచయం చేసుకుంటాను. మీరు కాస్త హెల్ప్ చెయ్యాలి నాకు

ఏవిష యంలో? అయోమయంగా చూసింది.

వర్క్ విషయంలో కాద్లెండి. నేను జాబ్‌కి క్రొత్తగాదు. మీ ఫ్రెండుని పరిచయం చేసే విషయంలో అంటూ నవ్వాడు వికాస్.

తన్మయంగా అతని కేసి చూస్తుండిపోయింది రేఖ.

ఎంతందంగా నవ్వుతాడు. పువ్వు వికసించినట్లు..సార్థక నామధేయుడు!

ఏమిటలా చూస్తున్నారు?

ఏం లేదు లెండి సర్దుకుని ఫైల్ తెరిచింది.

ఇతను ప్రతిరోజూ తనని గమనిస్తూంటే లు వర్క్ చెయ్యగలదా తను..

హలో రేఖా! భ్రమర కంఠం విని తలెత్తిం ేఖ.

హలో! ఎంతసేపయింది నువ్వొచ్చి? అడి ది.

ఇప్పుడేలే అవునూ ఏమిటీ విశేషం?

ఏముంది? ఈరోజు వికాస్ గారొచ్చారు

వికాస్!? ఆశ్చర్యంగా చూసింది భ్రమర


ఓ. అన్నట్లు మీకు పరిచయం చెయ్యలేదు మా. చూడండి వికాస్‌గారూ! ఈవిడే మా ఫ్రెండు భ్రమర. భ్రమరా! ఈయనే...వికాస్ పూర్తి చేసింది భ్రమర.

అమ్మయ్య బ్రతికించావ్ అంది రేఖ.

ఎయమ?

ఏం లేదు.

పదే పదే ఈయ ం న గారి



పేరు వల్లెవేయాల్సిన పని తప్పించినందుకు.

ఏంటండీ అంత అసహ్యంగా ఉందా నా పేరు? అడిగాడు వికాస్, అడుగుతూ రేఖ వైపు పరిశీలనగా చూసాడు.

ఎర్రబారిన ఆ వదనాన్ని చూడగానే అతడికి అర్థమైపోయింది. రేఖ తనను ప్రేమిస్తోంది! ఆ మాటకొస్తే ఆవిడను చూడగానే తనలో మాత్రం కలగడం లేదా సంచలనం...

★★★

హాయ్ రేఖా! అంటూ వచ్చింది భ్రమర

హాయ్. ఏమిటి విషయం? అడిగింది రేఖ.

నిన్న వికాస్ గార్ని కలిశాను

అలాగా అంది

ముందు అతని గురించి నీ అభిప్రాయం చెప్పు

రేఖ బుగ్గల్లో గులాబీలు విరిశాయి. చెప్పడానికేముందీ అంది.

ఏం లేకపోవడమేంటి? చక్కటి ఉద్యోగం చేస్తున్నాడు. చూట్టానికి సినిమా హీరోలా వుంటాడు. ఇతని కాలి గోటికి కూడా సురేష్ సరిరాడు.

రేఖకు ఎదలోయల్లో పన్నీటి జల్లు కురుస్తోంది.

అయితే అంది

అయితే ఏమిటి

మొద్దూ! నేను వికాస్ గారిని పెళ్ళి చేసుకోమని అడగాలనుకుంటున్నాన అంది భ్రమర.

రేఖ షాక్ తింది. ఎదలోయల్లో నిప్పులవాన కురుస్తోందిప్పుడు.

చాలా బాగుంది. మరి సురేష్‌గారికేం చెబుతావ్?

చెప్పడానికేముంది? ఇంకా చూపులేగా అయ్యాయ్

రేఖ మౌనం వహించింది.

మర్నాడు ఆఫీసుకు రాగానే వికాస్ వివరాలన్నీ చెప్పింది భ్రమర. అతనిదీ తమ కులమే అన్న విషయం దగ్గరే నిల్చిపోయింది రేఖ ఆలోచన.

చాలా తెలుసుకున్నావ్

మరి భ్రమర అంటే ఏమిటనుకున్నావ్? అదుగో వికాస్ వచ్చారు

గుడ్ మార్నింగ్ రేఖగారూ! భ్రమరగారూ మీక్కూడా అన్నాడు వికాస్, రిజిష్టర్‌లో సంతకం పెట్టడానికి వెళుతూ

అతను వెళ్ళాక తెల్లకాగితం ఒకటి బయటకు తీసింది రేఖ. దానిమీద లీవ్‌కి అప్లయ్ చేసి లేచి నిల్చుంది.

ఈలోగా వికాస్ వచ్చాడు.

ఎక్కడికి వెడుతున్నారు? అడిగాడు ఆశ్చర్యంగా.

చెప్తాను అంది రేఖ ఆఫీసర్ రూమ్‌కేసి నడుస్తూ.

వికాస్ అయోమయంగా చూస్తూ నిల్చున్నాడు. అయిదు నిముషాల్లో వచ్చింది రేఖ. వస్తూనే ఫైల్స్ సొరుగులో పెట్టి తాళం వేసి హాండ్ బ్యాగ్ తీసుకుని చెప్పులేసుకుంది.

నేను ఇంటికి వెడుతున్నాను. తలపోటుగా ఉ ం అంది.

అది వికాస్‌కో, భ్రమరకో అర్థం కాలేదు ఇ కీ.

ఏమిటో నేను వచ్చేసరికి ఆమె వెళ్ళిపోయ ం నిరుత్సాహంగా సీట్లో కూలబడ్డాడు వికాస్.

సర్లెండి. దానికేంగాని మీరు పెళ్ళెప్పుడు ‌ కుంటారు? అడిగింది భ్రమర అతని సీటు దగ్గర పెళ్ళి.

కళ్యాణయోగం వచ్చినప్పుడు... ప్పాడు చిరాగ్గా.

ఎవరినైనా ప్రేమించారా? ఆరాగా అడి ం.

లేదుకోండి.

పోనీ ఇప్పుడు చెప్పండి, నేను అం ంగా ఉన్నానా?

మీకు లోటండీ

అయితే నన్ను పెళ్ళి చేసుకోవటానికి మీ మిటి అభ్యంతరం? సూటిగా లైన్లోకి వచ్చేసింది భ్రమ

మిమ్మల్నా?

అవును నన్నే. ఇప్పుడేగా నేను అందంగ న్నాని అన్నారు

అవును కాని ఇప్పటికిప్పుడు ఇలా అడి ఏం చెప్పగలను?

పోనీ ఇప్పుడు కాకపోతే రేపు చెప్పండి. పోతే నాలుగు రోజులు పోయాక చెప్పండి

సర్లెండి అన్నాడు వికాస్ నిరుత్సాహంగా.

★★★

నాలుగు రోజుల తర్వాత ఆఫీసుకు వెళ్ళిం ేఖ. అప్పటికింకా భ్రమర రాలేదు.

ఆమెను చూడగానే వెయ్యి క్యాండిల్ బల్బ్ వెలిగింది వికాస్ ముఖం.

ఏమిటండీ! నాలుగు రోజుల నుంచీ ద మే లేదు. వంట్లో బాగుండలేదా?

అవునండీ అంది రేఖ.

అరె ఏమిటినుష్టీ?

ఏం లేదు. మామూలు జ్వరమే

పోనీ తగ్గింది కదా. అన్నట్లు చెప్పడం మరి ను. ఈరోజు మనకు క్రొత్తబాస్ వచ్చారు

వికాస్ మాటలు విని ఆశ్చర్యంగా అ కేసి చూసింది రేఖ. ధనంజయరావుకి ట్రాన్స్‌ఫర్ అయ్యిందని తెలియదామెకు.

నిజంగానా? నమ్మలేనట్లు అడిగింది.

నిజం. మీమీదొట్టు. మేమంతా పరిచయం చేసుకున్నాం. మీరూ వెళ్ళిరండి

భ్రమరను కూడా రానివ్వండి

మాటల్లోనే వచ్చేసింది భ్రమర.

భ్రమా! నీకో గుడ్ న్యూస్. మనకు క్రొత్తబాస్ వచ్చారట

బాడ్ న్యూస్. క్రొత్త యముడను అంది భ్రమర నవ్వి.

ఛ.ఛ. అలా ఎందుకనుకోవాలి? అందరూ ఒకలాగే ఉంటారా? పద, వెళ్ళి పరిచయం చేసుకొద్దాం. నీ కోసమే ఆగాను..

ఇద్దరూ ఆఫీసర్ గదిలోకి వెళ్ళారు. అతన్ని చూస్తూనే రెప్పవెయ్యటం మరిచిపోయింది భ్రమర. రేఖ పరిస్థితీ అలాగే ఉంది. కారణం అతనో అందమైన యువకుడు.

కూర్చోండి మేడమ్! నా పేరు మధుమూర్తి.మీరు...?

ఈమె భ్రమర నా పేరు రేఖ..

కూర్చోమంటే కూర్చోలేదు. నన్ను చూస్తే ఎందుకంత భయం? రాక్షసుడిలా ఉన్నానా? నవ్వుతూ అడిగాడు మధుమూర్తి.

టక్కున కూర్చున్నారిద్దరూ. అతను ఫ్లాస్క్‌లో నుంచి టీ కప్పుల్లోకి వంచి ఇద్దరికీ ఇచ్చాడు. వణుకుతున్న చేతుల్తో అందుకున్నారు.

నవ్వాడతను. ముందు మీరు నన్ను చూసి భయపడటం మానుకోవాలి చెప్పాడు.

కాస్సేపటి తర్వాత ఇద్దరూ బయటకొచ్చారు.

★★★

ఊ?

ఊ

ఎలా చెప్పాలో తెలియట్లేదు

మామూలుగా నోటితో చెప్పెయ్

జోకికి సంతోషించాలని నాకు నవ్వు రావటం లేదు ప్రస్తుతం నా మనసు చెడిపోయింది

ఎందుకని?

నిన్న మధుమూర్తిగారింటికి వెళ్ళాను. ఆయన వికాస్‌కంటే పెద్ద పొజిషన్‌లో ఉన్నారు కదా. నన్ను పెళ్ళి చేసుకుంటారేమో అని ఆశపడి వెళ్ళాను. కాని ఆయనకు ఆల్‌రెడీ పెళ్ళయిపోయింది. భార్య, బాబూ ఉన్నారు నిరాశగా నిట్టూర్చింది భ్రమర.

మీ అమ్మ, నాన్న నీకు తగిన పేరే పెట్టార్లే అంది రేఖ.

ఆ రోజు సాయంత్రం పార్కులో వికాస్ కనిపించాడు భ్రమరకు.

ఏమండీ! ఏమిటాలోచించారు. ఒక నిర్ణయానికి వచ్చారా?

ఆమె ప్రపోజల్‌ని అప్పుడే మరిచిపోయాడు వికాస్. అందుకనే ప్రశ్నార్థకంగా ఆమెకేసి చూసాడు.

అదేనండి మన పెళ్ళి విషయం గుర్తు చేసింది.

ఓ అదా, సారీనండీ

ఖంగుతింది భ్రమర ఎందుకనీ? అడిగింది మెల్లగా

నేనో అమ్మాయికి ప్రామిస్ చేసాను

ఎవరా అమ్మాయి? కోపంగా అడిగింది.

రేఖ

రేఖా?

అవునండీ అవే

వికాస్‌గారూ! ఎంత నయవంచకులండీ మీరు! నన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పి ఇప్పుడేమో రేఖ వెంట పడుతున్నారు. మీ మగాళ్ళంతా ఇంతే. ఒక పువ్వు మీద నుంచి మరో పువ్వు మీదకు వ్రాలే తుమ్మెదు

ఆవేశపడకండి భ్రమరా! మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానని ఎప్పుడూ అనలేదు. రేఖగారిని తొలిసారి చూసినప్పుడే ఒక నిర్ణయానికి వచ్చేశాను. మీరడిగినప్పటికి ఆమె అభిప్రాయం తెలియకపోవటం వల్ల తర్వాత చెప్తానని మీకు చెప్పాను.

మరో విషయం. నన్ను తుమ్మెదతో పోల్చారు మీరు. ఒక్కసారి ఆలోచించండి. ఎవరు భ్రమరంలాంటి వారో. ముందు సురేష్‌గార్ని చూసి, ఆ తర్వాత అతనికంటే కాస్త మంచి ఉద్యోగంలో ఉన్న నాకు వల వెయ్యాలని చూసారు.

ఈలోగా మధుమూర్తిగారు రాగానే నాకంటే ఇంకా పెద్దపొజిషన్లో ఉన్నారని ఆయనగారి మీద కన్నేశారు. పాపం అతనికి పెళ్ళయిపోయిందని తెలిసాక మళ్ళీ నా వెంట బడ్డారు ఊపిరి పీల్చుకోడానికన్నట్లు ఆగాడు వికాస్.

భ్రమర ముఖం మాడిపోయింది.

మీకు..మీకు ఇదంతా ఎలా తెలుసు? రేఖ చెప్పిందా?

ఆవిడ అలాంటి మనిషి కాదు. మధుమూర్తి మా బావ. నిన్న మీరు వాళ్ళింటికి వెళ్ళినప్పుడు అక్కడే ఉన్నాను. సర్లెండి దానికేం గాని మళ్ళీ సురేష్ కోసం ట్రై చేస్తారేమో. అది అసాధ్యం. ఎందుకంటే అతనికి పెళ్ళి నిశ్చయం అయిపోయింది. ఇదిగో శుభలేఖ

సురేష్! అతను మీకెలా తెలుసు?

అతను నా క్లోజ్ ఫ్రెండ్ అంటూనే వెళ్ళటానికి లేచాడు వికాస్.

భ్రమర నిల్చోటానికి శక్తిలేని దానిలా అలాగే కూర్చుండిపోయింది.

★

